“మీలో ఎవ్వెరూ అల్లాహ్ పట్ల ఉత్తమమైన అంచనాలు కలిగి ఉన్న స్థితిలో తప్ప చనిపోకండి.”

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “మరణానికి మూడు దినముల
ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “మీలో ఎవ్వెరూ అల్లాహ్ పట్ల ఉత్తమమైన అంచనాలు కలిగి ఉన్న స్థితిలో తప్ప చనిపోకండి.”
[దృఢమైనది] [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

ఈ హదీథులో ముస్లిములకు అల్లాహ్ పట్ల ఉత్తమమైన అంచనాలను కలిగి ఉన్న స్థితిలో తప్ప చనిపోకండి అని హితబోధ చేస్తున్నారు. ముఖ్యంగా మరణ శయ్యపై ఉన్న స్థితిలో (భయం కాక) అల్లాహ్ యొక్క కరుణ, క్షమాపణ పట్ల ఆశ, విశ్వాసము అత్యున్నత స్థితిలో ఉండాలి. ఎందుకంటే అల్లాహ్ పట్ల భయం అనేది మంచి పనులు చేయుటను వృద్ధి చేస్తుంది. కానీ మరణ శయ్యపై ఉన్న స్థితి ఆచరణలను వృద్ధి చేసుకుని సమర్పించుకునే స్థితి కాదు. కనుక ఆ స్థితిలో కావలసినది అల్లాహ్ యొక్క కరుణ మరియు క్షమాపణ పట్ల అచంచలమైన విశ్వాసము మరియు ఆశ.

https://sunnah.global/hadeeth/te/show/3779